తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

18 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 320

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

బాలరాముడి నుదిటిపై సూర్య తిలకం

- బాల రాముడికి దివ్య అభిషేకం నిర్వహణ
- దేశవిదేశాల నుంచి పోటెత్తిన భక్తులు

తరంగాలు-యోధ్య,

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై -మిగతా 2 లో

## జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు

- తదుపరి పరిశోధనలు కొనసాగిస్తూనే ఉంటాం
- ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడి




తరంగాలు-అహ్మదాబాద్,

అందని ద్రాక్షగా ఉన్న చందమామ దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా ల్యాండర్‌ను దింపి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది భారత్. ఈ ప్రయోగం గురించి తాజాగా దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి స్పందించారు. భవిష్యత్తుల్లోనూ మరిన్ని జాబిల్లి యాత్రలు చేపడతామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ పాల్గొన్నారు. -మిగతా 2 లో

## అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోడీ



- ఎలక్టోరల్ బాండ్లే ఇందుకు నిదర్శనం
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్ గాంధీ

తరంగాలు-న్యూఢిలీ

ప్రధాని నరేంద్ర మోదీ అవినీతికి ఛాంపియన్ అని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంపై ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ,ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం అని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ ఇచ్చిన ఇంటర్వ్యూ స్క్రిప్ట్ అని విమర్శించారు. పారదర్శకత కోసం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. అదే నిజమైతే ఆ వ్యవస్థను సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. 'ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం. దేశంలోని వ్యాపారవేత్తలందరూ దీన్ని అర్థం చేసుకున్నారు. ప్రధానమంత్రి ఎంత స్పష్టత ఇవ్వాలనుకున్నా దాని వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. ఎందుకంటే ప్రధాని అవినీతికి నాయకుడని దేశం మొత్తానికి తెలుసు' అని రాహుల్ గాంధీ రాహుల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఈ ఏడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు రద్దు -మిగతా 2 లో



## కాంగ్రెస్ స్టార్ కాంపెయనర్గా రేవంత్

కేరళలో రెండ్రోజుల పాటు ప్రచారం

తరంగాలు-హైదరాబాద్, :

కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాలని 7 రాష్ట్రాల పీసీసీల నుంచి రేవంత్ కు ఆహ్వానం వచ్చింది. ఇందులో ఏపీ, కర్ణాటక,మహారాష్ట్ర,కేరళతో పాటు తమిళనాడు,బీహార్ ,గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ ఖరారైంది. కేరళలో రెండు -మిగతా 2 లో

## కెసిఆర్‌కు ఇసి నోటీసులు జారీ

సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు



తరంగాలు-హైదరాబాద్,

సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలలపై నోటిసులు జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చింది. గురువారం 18వ తేదీ లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. గురువారం ఉదయం 11 గంటలలోగా కేసీఆర్ వివరణ ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు బుధవారం ఈసీ నోటీసులు ఇచ్చింది. సిరిసిల్ల సభలో -మిగతా 2 లో



## కలుషిత ఆహారం తిని విద్యార్థి మృతి

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారనమన్న ఆర్ఎస్పీ


తరంగాలు-భువనగిరి

భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థి ప్రశాంత్(12) -మిగతా 2 లో

## ఈశాన్య రాష్ట్రాలను నాశనం చేసింది కాంగ్రెస్

- వారు అధికారంలో ఉంటే ఫోన్ బిల్లుల 5వేలు ఉండేది
- అగర్తల ప్రచారంలో ప్రధాని మోడీ

తరంగాలు-అగర్తల



లోక్‌సభ తొలి దశ ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న వేళ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు'ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా వచ్చేది. గతంలో -మిగతా 2 లో

# కాంగ్రెస్ స్టార్ కాంపెయినర్గా రేవంత్

(మొదటి తరువాయి)

రోజులు రేవంత్ ప్రచారం చేయనున్నారు. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్ తో పాటు కేసీ వేణుగోపాల్ పోటీ చేస్తున్న అలప్పుజ సెగ్మెంట్లలో క్యాంపెయిన్ చేయనున్నారు. మరో వైపు ఏప్రిల్ 19 నుంచి వచ్చేనెల 11 వరకు రాష్ట్రంలో సీఎం రేవంత్ సుడిగాలి పర్యటన చేయనున్నారు రేవంత్. 50 సభలు, 15 రోడ్ షోలలో పాల్గొనున్నారు.

# అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోడీ



(మొదటి తరువాయి)

చేసింది. ఈ పథకంపై స్పందించిన మోదీ ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయాల్లో నల్లధనాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. దర్యాప్తు సంస్థల ద్వారా ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన 16 కంపెనీలు ఇచ్చిన మొత్తం విరాళాలలో కేవలం 37 శాతం మాత్రమే బీజేపీకి, మిగతా 63 శాతం ప్రతిపక్ష పార్టీలకు చేరాయని మోదీ వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేసేందుకు ఒకవైపు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని రాహుల్ చెప్పారు. ఈ ఎన్నికలలో నిరుద్యోగం అతిపెద్ద సమస్య కాగా రెండో సమస్యగా ద్రవ్యోల్బణం ఉందన్నారు. కానీ ఈ సమస్యలపై ప్రధాని గానీ, బీజేపీ గానీ మాట్లాడడం లేదని విమర్శించారు.

# జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు

(మొదటి తరువాయి)

ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రయాన్-3 విజయవంతమైంది. దాన్నుంచి డేటాను సేకరించి శాస్త్రీయ అధ్యయనం చేస్తున్నాం. ఇక, జాబిల్లిపై భారతీయుడు అడుగుపెట్టేంతవరకు చంద్రయాన్ సిరీస్‌లను కొనసాగించాలని అనుకుంటున్నాం. అంతకంటే ముందు ఇంకా చాలా సాంకేతికతలపై పట్టు సాధించాలి. అక్కడికి వెళ్లి తిరిగి రావడంపై పరిశోధనలు చేయాలి. తదుపరి మిషన్‌లో దీన్ని ప్రయత్నిస్తాం అని వెల్లడించారు. భారత్ త్వరలో చేపట్టబోయే గగన్‌యాన్ గురించి సోమనాథ్ మాట్లాడారు. 'దీనికంటే ముందు ఈ ఏడాది ఓ మానవరహిత మిషన్‌ను చేపట్టనున్నాం. ఏప్రిల్ 24న ఎయిర్‌డ్రాప్ వ్యవస్థను పరీక్షించనున్నాం. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో రెండు మానవరహిత యాత్రలను చేపట్టబోతున్నాం. అన్నీ అనుకూలిస్తే 2025 చివరికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతాం అని పేర్కొన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇప్పటికే నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. మనుషులను సురక్షితంగా తీసుకెళ్లడానికి అనువైన అఇ20 క్రయోజనిక్ ఇంజిన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రయోగంతో వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులో భూకక్ష్యలోకి పంపుతారు. ఇందుకోసం ఎల్‌వీఎం-మార్క్3 రాకెట్‌ను ఉపయోగించనున్నారు. దాదాపు 3 రోజుల తర్వాత భూమికి తిరిగొస్తారు. తిరుగు ప్రయాణంలో వ్యోమనౌక సముద్ర జలాల్లో ల్యాండ్ అవుతుంది.


# కెసిఆర్‌కు ఇసి నోటీసులు జారీ

(మొదటి తరువాయి)



సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా కేసీఆర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. గతసారి కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎలక్షన్ కమిషన్ సీరియస్ అయింది. కేసీఆర్, కేటీఆర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుచిత వ్యాఖ్యలతో అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వెళుతుండడంతో ఈసీ సీరియస్‌గా ఉంది. ఈ నేపథ్యంలో సిరిసిల్లలో కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోడానికి ఏప్రిల్ 25 వరకు అవకాశముంది. మే 13న పోలింగ్... జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. కాగా షెడ్యూల్ విడుదల అయిన నాటి నుంచి పోలీసులు దాదాపు రూ. వంద కోట్లకు పైగా నగదు సీజ్ చేశారు. ఇప్పటికే 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ, బీఆరెస్ పార్టీలు ప్రకటించాయి. అధికారి పార్టీ కాంగ్రెస్ 14 చోట్ల అభ్యర్థులను ఖరారు చేసింది.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ





(మొదటి తరువాయి)

కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్థరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరోవైపు.. రామనవమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని ప్రధాని చెప్పారు. ఈ శుభ సందర్భంలో నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయాయన్నారు. ఈ ఏడాది నేనూ, లక్షలాది మంది నా దేశ ప్రజలు అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకున్నాం. ఈ జ్ఞాపకాలు ఇప్పటికీ నాలో శక్తిని నింపుతాయి అని ప్రధాని ట్వీట్ చేశారు.

## ఈశాన్య రాష్ట్రాలను
# నాశనం చేసింది కాంగ్రెస్

(మొదటి తరువాయి)



ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు తగ్గింది. ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యునిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు. దేశంలో 3 కోట్ల నూతన గృహాలు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. త్రిపురలో పేద ప్రజలకు అందులో భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు.

# కలుషిత ఆహారం తిని విద్యార్థి మృతి

(మొదటి తరువాయి)

మంగళవారం రాత్రి మృతిచెందాడు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జిబ్లిక్‌పల్లికి చెందిన మహేశ్ కుమారుడు ప్రశాంత్ ఆరో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 12న కలుషిత ఆహారం వల్ల సుమారు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రశాంత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో 13న హైదరాబాద్ తరలించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి మంగళవారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. అస్వస్థతకు గురైన వారిలో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ముగ్గురు, ఉస్మానియాలో ఇద్దరు, భువనగిరి జిల్లా ఆసుపత్రిలో ఏడుగురు చికిత్స పొందుతున్నారు. ఘటనకు బాధ్యుడిగా ప్రిన్సిపల్ శ్రీరాముల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ గురుకులాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ ప్రిన్సిపల్ రాముకు బాధ్యతలు అప్పగించారు. ఇదిలావుంటే గురుకుల పాఠశాలలో ఆ పసి బాలుడి చావు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. భువనగిరి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై మాజీ గురుకుల పాఠశాల కార్యదర్శి బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఇంతకంటే ఇంకేమైనా ఘోరం ఉంటదా? అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలల్లో క్షేత్ర స్థాయి నియంత్రణ లోపించిందని, వ్యవస్థను చక్కదిద్దండి అని తాను ఎన్నోసార్లు వేడుకున్నా సిఎం రేవంత్ గుండె కరగడం లేదని విమర్శలు గుప్పించారు. కెసిఆర్ హయాంలో ప్రవేశపెట్టిన పనేషియా కమాండ్ సెంటర్ నేడు నిరాదరణకు గురైందని, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఎలా నిరాదకరణకు గురైందో ఈ వ్యవస్థ కూడా అంతే అయిందని దుయ్యబట్టారు. పాఠశాలల్లో కౌన్సిలర్లు పెట్టమని వేడుకున్న కరుణించే నాధుడే లేదని, గత నాలుగు నెలలు ప్రతీకార రాజకీయాలకు మాత్రమే కాంగ్రెస్ పరిమితమైందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. పేద బిడ్డల కడుపుల్లో విషమెట్ల పడుతున్నదో తెలిసే అవకాశమే లేదని, ఈ చేతకాని కాంగ్రెస్‌ను అర్జంటుగా ఇంటికి పంపిద్దామని పిలుపునిచ్చారు. మన బిడ్డల ప్రాణాలను మనం కాపాడుకుందామని రండి అని కోరారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే బిజెపి ఔట్

-180 సీట్లకు మించి సాధించడం కష్టమే
-ఇవిఎంల ట్యాంపరింగ్ లేకుండా చేయగలరా
-400 సీట్లు వస్తాయని ధీమాగా ఎలా చెప్పగలరు

తరంగాలు-లక్నో,

ఎన్నికలు సజావుగా జరిగితే..ఈవిఎంల ట్యాంపరింగ్ జరక్కపోతే బిజెపికి 180కి మించి సీట్లు రావని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఈవీఎంల ట్యాంపరింగ్ అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా దేశంగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగితే బీజేపీకి 180కి మించి సీట్లు రావని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో



బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ, ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని ప్రశ్నించారు. వాళ్లేమైనా జ్యోతిష్యులా? ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని అంటున్నారు? వాళ్లు ఇంతకుముందు ఏదైనా చేసి ఉండాలి. లేదంటే 400 సీట్లు వస్తాయని ఎలా ఢంకా బజాయిస్తున్నారని ప్రశ్నించారు. ఈరోజు దేశంలో ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా ఎన్నికలు జరిగితే బిజెపికి 180కు మించి సీట్లు రావని నేను ధీమాగా చెప్పగలను. నిజానికి 180 కంటే తక్కువ సీట్లే వాళ్లకు వస్తాయని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఈతరహా రాజకీయాలను ఆశించడం లేదని ప్రియాంక గాంధీ అన్నారు. పదేళ్లుగా సామాన్య ప్రజానీకం, మహిళల జీవితాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని, ఉద్యోగాలు లేవని, ధరలు కిందకు దిగడం లేదని అన్నారు. ఇది పండుగల సీజన్ అయినప్పటికీ, ఈరోజు రామనవమి చేసుకుంటున్నప్పటికీ ప్రజలకు దగ్గర ఏది కొనాలన్నా డబ్బులు లేవన్నారు. ప్రధాని నిరుద్యోగం గురించి మాట్లాడరు. ద్రవ్యోల్బణం ఊసెత్తరు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆయనకు ఈ విషయం చెప్పరు. ప్రజల నుంచి ఆయన దూరంగా జరిగారని ప్రియాంక వ్యాఖ్యానించారు. షహరాన్‌పూర్ ప్రజల నుంచి తమకు వస్తున్న అనూహ్య స్పందన దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీకి ఉద్వాసన తప్పదని అన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా మద్దిసెట్టి




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం నుండి నామినేషన్ వేస్తున్నానని , నాకు మద్దతుగా బహుజన ముక్తి ఆల్ ఇండియా పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ తెలుపుతున్నారని అన్నారు . అలాగే తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు క్రిస్టియన్ ముస్లిం దళిత డిఫెక్స్ పోర్స్ రాష్ట్ర నేతలు డి.నవీన్ నాయక్ , ఎస్ కే జాన్ పాషా , మహబూబాద్ పార్లమెంటు నియోజవర్గం ఎంపీ అభ్యర్థిగా కొనక రామదాసు ను ప్రకటిస్తున్నామని తెలిపారు . జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ ప్రజల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఎన్నికలు అని మతం పేరుతో బిజెపి , ప్రాంతం పేరుతో బిఆర్ఎస్ , కులం పేరుతో కాంగ్రెస్ పార్టీ లు ప్రజలను అడ్డుపెట్టుకుని మభ్యపెడుతూ ఓట్లు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . వారి వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు . ఓటు ఎవరికి వేయాలో ప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు . కేవలం వెనకబడిన ప్రజల సంక్షేమం కొరకు మరియు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం , రాజ్యాంగ రక్షణ కొరకు , ప్రాథమిక హక్కులను కాపాడుకొనేందుకు ఈ ఎన్నికల్లో నిలబడుతున్నామని తెలియజేశారు . మతం పేరుతో క్రైస్తవులపై , ముస్లింసులపై జరుగుతున్న దాడులు అలాగే కులం పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీలపై అన్ని రాజకీయ పార్టీల ధమనకాండ జరపడం హేయబద్ధమన్నారు . ప్రజాస్వామ్య దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలని బిజెపి , ఆర్ఎస్ఎస్ ల కుట్రను అడ్డుకుంటామని అన్నారు . కాంగ్రెస్ పార్టీలో కేవలం రెడ్డి వర్గం నేతలే ఆదిపత్యం చలాయించే ధోరణి తీవ్రంగా ఖండించారు . అత్యధిక మెజార్టీ ఓట్లు కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజనులందరూ ఒకే తాటిమీద ఉండి మన ఓట్లు మనమే వేసుకుని బహుజన రాజాధికారం తెచ్చుకుని రాజ్యాంగాన్ని మారుస్తానని అన వారికి మరియు అగ్రకుల ధోరణి చూపిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ యం రాష్ట్ర నేత రాజులపాటి ఐలన్న , వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రమేష్ , స్టేట్ లీడర్ కూనం సూరయ్య మరియు రచ్చ సుజాత తదితరులు పాల్గొన్నారు .

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**-పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు..**



**తరంగాలు /శాయంపేట:**

శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పాల్గొని స్వామి కి అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వచ్చే బ్రహ్మోత్సవాలు కూడా గ్రామస్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవం ఇంత వైభవంగా నిర్వహించడానికి సహకరించిన కృషిచేసిన గ్రామస్థులకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## వైభవంగా పండువగా సీతారాముల కల్యాణం కమణీయం

**- భక్తజన సంద్రంగా మారిన రామాలయం ధర్మకర్తల మండలి సభ్యుల సహకారంతో అన్ని వసతుల ఏర్పాట్లు**

**- సీత రామయ్యలకు పట్టువస్త్రాలు సమర్పించిన భక్తులు**



**తరంగాలు /కామారెడ్డి**

రామారెడ్డి మండలం కేంద్రంలో వైభవంగా సీతా రాముల కల్యాణం నిర్వహించిన ఆలయ అర్చకులు శ్రీరామ నవమి సందర్భంగా రామారెడ్డి మండల కేంద్రంలో గల రామాలయం వద్దకు భక్తజనం వివిధ మార్గాల గుండ సీతారాముల కల్యాణం చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాకతీయుల నాటీ పురాతన పవిత్ర పుణ్యక్షేత్రానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ హజరై సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. సీతా రాముల కల్యాణం జరగగా ఉత్సవ మూర్తులకు భక్తులు పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవ వేడుకలు భాగంగా ఏటా జరిగే ఈ వేడుకలు ఈసారి అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ చైర్మన్ చెప్పారు. సీతారాముల విగ్రహాలను ఈ ఏడాది ఉత్సవమూర్తులను రథాల చౌరస్తా వద్ద నుండి ఎదుర్కోలు ప్రారంభించి ఆలయానికి ఉత్సవమూర్తులను సమాయానికి ఆలయానికి చేర్చారు. భక్తుల భజన సంకీర్తనల మధ్య కళ్యాణ వేడుకలు నిర్వహించారు. కళ్యాణ అనంతరం ఎమ్మెల్యే మధన్ మోహన్ మాట్లాడుతూ, సీతారాముల కళ్యాణం పూర్వ ధర్మాన్ని చరిత్ర ను చాటిచెపుతూ , అలనాటి సీతా రాములు శాంతి స్వరూపులు అని అన్నారు. ప్రతి ఒక్కరు సీతారాముల వలె లోకానికి చాటి చెప్పే విధంగా ఉండాలన్నారు. కులాలు మత ద్వేషాలు కడుపు నింపవని అన్నారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించి ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఆలయాలు, విద్యాలయాల వద్ద రాజకీయం చేయరాదని అన్నారు. కుట్రలు కుతంత్రాలకు తావులేకుండా శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని అన్నారు. అనంతరం అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం మండలం కేంద్రంలో ఘనంగా శ్రీరామ నవమి



**తరంగాలు /సంగెం**

భారతీయులందరు పరమ పవిత్రమైన రోజుగా భావించే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని సంగెం మండలం కేంద్రంలోని హనుమాన్ గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. రాముడి తరపున సంగెం మండలం యం.పి.పీ కందగట్ల కళావతి నరహరి దంపతులు, సీతమ్మ తరపున సంగెం యం.పి.టి.సీ మెట్టుపల్లి మల్లయ్య దంపతులు, గంగుల శ్రీనివాస్ దంపతులు కూర్చుని కళ్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి మాట్లాడుతూ సీతా రామచంద్రుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఐదు వందల సంవత్సరాల భారతీయుల కల అయిన అయోధ్య లో భవ్య రామ్ మందిరం నిర్మాణం జరుగడం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, ఉండీల మల్లి కార్జున్, ఆగపాటి రామకృష్ణ, మునుకుంట్ల మధుకర్ లతో పాటు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, సంగెం మండలం లో ని వివిధ గ్రామాల నుండి దాదాపు ఐదు వందల మంది భక్తులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు



**తరంగాలు /పరకాల:**

సీతారాముల కల్యాణోత్సవం బుధవారం పరకాల పట్టణం లోని సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాముల కల్యాణానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో కల్యాణవేదికపై ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం మంత్రోచ్ఛ రణల మధ్య ఘనంగా కల్యాణం నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని వందలాది భక్తజనం కన్నులారా వీక్షించి తరించారు. మొదటగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులను ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు.

## ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం జరిగేనా...?

**-పట్టాలిచ్చి మొహం చాటేస్తున్న రెవెన్యూ అధికారులు**

**-గూడు వెళ్లబోసుకుంటున్న ఇల్లు లేని నిరుపేదలు**





**తరంగాలు/కేసముద్రం/**

భూక్యరాం తండా, కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్ గ్రామ పంచాయతీకి చెందిన 45 మంది లబ్ధిదారులకు 75గజాల ఇండ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేసి దాదాపుగా ఎనిమిది నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఈ విషయంపై ఎలాంటి పరిష్కార మార్గాలు చూపకుండా కాలయాపన చేయడంలో మతిలాబ్ ఏంటో అర్థం కావడం లేదని లబ్ధిదారులు నిరాశకు గురి అవుతున్నారు. ఇట్టి విషయం ఎన్నోసార్లు పలు పత్రికా ముఖంగా వచ్చిన కూడా స్పందించకుండా కేసముద్రం మండల ఎమ్మార్వో నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం వెనక కారణం ఏంటి?అని తిల్లులేని నిరుపేదలకు అర్థం కాని ప్రశ్నగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంపిణీ చేసిన అధికారి తిరిగి ఇంటి నిర్మాణం ఆపడంలో మర్మం ఏంటి? ఇట్టి విషయంపై లబ్ధిదారులు పలుమార్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అట్టి ఫిర్యాదు పై ఎటువంటి పరిష్కార మార్గాలు చూపకుండా కాలయాపన చేస్తున్నారనీ తప్పించి అట్టి ఫిర్యాదులు టప్ప బుట్టాకే పరిమితమయ్యాయి లబ్ధిదారుల ఆవేదన,. మొన్న రంగోజు ఉపేంద్ర వాళ్ళ అత్తమ్మ చనిపోగా అద్దె ఇంటి యజమాని వాళ్ళ అత్తమ్మ శవాన్ని ఇంటి ముందు ఉంచడానికి అనుమతించలేదన్న సంగతి ప్రజలు మరియు అధికారులు గమనించారు. ఇటువంటి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆ నిరుపేదలను ఆదుకుంటే, ఈ అధికారులు నాయకుల ఒత్తిళ్లకు గురై లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాలు చేయకుండా అడ్డు పడుతున్నారని మా సొంత ఇంటి కల మీద నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటువంటప్పుడు లబ్ధిదారులకు పట్టాలు ఎందుకు ఇచ్చారని, పట్టాలిచి బదనం చేశారని లబ్ధిదారులు అంటున్నారు. ఇట్టి విషయంపై లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఇప్పుడున్న ఎమ్మార్వో గకు తేదీ:28-12-2024 రోజున ఇంటి స్థలము అప్ప దించాలని లేఖ రాశామని, ఆ తరువాత అధికారులు వచ్చి లబ్ధిదారులకు స్థలమును అప్పగించి హద్దులను నిర్ణయించడం జరిగిందని. కానీ కొంతమంది పలుకుబడి ఉపయోగించి రాజకీయ చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అందుకే ఎన్ని నెలలు గడుస్తున్న ఇంకా లబ్ధిదారులకు ఇంటి స్థలమును వారికి అప్పగించ లేదని తప్పుడు సమాచారంను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు మరియు మహబూబాబాద్ ఆర్డిఓకు లబ్ధిదారులు తెలపడంతో ఇట్టి విషయంలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని. ఇకనైనా ఎవరి ఒత్తిడికి గురి కాకుండా అధికారులు లబ్ధిదారులకు న్యాయం చేసి ఇంటి నిర్మాణం చేసుకునేలా వారికి అండగా నిలబడాలని ఆ నిరుపేద ఇల్లు లేని లబ్ధిదారులు రెవెన్యూ అధికారులను వేడుకుంటున్నారు.

# ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**-శ్రీరామ నామంతో మార్మోగిన రామాలయాలు.**
**-కనుల విందుగా వేడుకను తిలకించిన అశేష భక్తజనం.**



**తరంగాలు /నడికూడ:**
శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా నడికూడ మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పురోహితులు నరహరి శర్మ ఆధ్వర్యంలో సీతమ్మకు తల్లిదండ్రులుగా బెజ్జంకి సౌమ్య- రాజేందర్ దంపతులు మరియు శ్రీరాముడు తల్లిదండ్రులుగా మూరాల పద్మ - శ్రీనివాస్ దంపతులచే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహాలను చూడచక్కగా నూతన పట్టు వస్త్రాలు ధరింపజేసి సీతమ్మ వారిని పెళ్లికూతురుగా, శ్రీరాముడిని పెళ్లి కొడుకుగా పూలమాలలతో అలంకరించి, రఘువంశ రామయ్య సుగుణాల సీతమ్మలకు ముత్యాల తలంబ్రాలు పోసి స్వామివారి కళ్యాణాన్ని కనుల విందుగా జరిపించారు. ఈ కళ్యాణ వేడుకను అశేష భక్తజనం వీక్షించే విధంగా చలువ పందిల్లతో ఆలయాన్ని సుందరీకరణ చేసి ఏర్పాట్లను కట్టుదిట్టంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసి అనంతరం అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు, అశేష భక్తజనం పాల్గొన్నారు.

# చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**వనపర్తి-తరంగాలు**
చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యమైంది. వనపర్తి జిల్లా కేంద్రం లోని రాయి గడ్డ కాలనీకి చెందిన ఉందేకోటి కృష్ణ (42) మంగళవారం మధ్యాహ్నం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నల్లచెరువులో పడి నీట మునిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు గాలించారు. రెండవ రోజు గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామరాజు తెలిపారు.

# ధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన దేవుడు లేడు

**-పరకాల శాసనసభ్యుడు రేవూరి అన్నారు.**



**తరంగాలు /పరకాల:**
శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పరకాల నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో ఆయన బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట పరకాల పట్టణంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణం ఉత్సవంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులతో పాల్గొని పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం పరకాలలోని శ్రీ భవాని కుంకుమేశ్వరస్వామీ దేవాలయంలో కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు అలాగే అత్మకూర్ మండలంలోని గుడెప్పాడ్ లోని రామాలయంలో ఆత్మకూర్ లోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం అక్కంపేట లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం, నాగయ్య పల్లె లోని హనుమాన్ గుడిలో, గీసుగొండ మండలం శ్రీ గంగా భవాని సమేత శ్రీ వైద్యనాదేశ్వరాలయం ఆరేపల్లి లోని శ్రీ వీరాంజనేయ దేవాలయంలో చంద్రయ్య పల్లి లోని హనుమాన్ గుడి, గీసుగొండ లోని శివాలయంలో 17 వా డివిజన్ పరిధిలోని స్తంభంపల్లి లోని భక్తాంజనేయ స్వామి దేవాలయం మరియు వసంతాపురం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సీతా రాముల కళ్యాణోత్సవాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సితారాముల విశిష్టతను ఆయన కొనియాడారు. సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని, శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఆ సీతారాముల ఆశీస్సులు పరకాల నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కాంక్షించారు.

# ఆలయాల్లో భక్తులతో మమేకమైన నామ

**-శ్రీరామ నవమి వేడుకల్లో నామ**
**-స్థానిక నాయకులతో కలిసి పలు ఆలయాలను సందర్శించిన నామ**
**-శ్రీసీతారాముల స్వామి వారి ఆశీస్సులు పొందిన నామ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు ఆలయాలనుస్థానిక నేతలతో కలిసి సందర్శించి శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని , ప్రజలతో, భక్తులతో మమేకమై శ్రీ సీతారాముల స్వామి వారి ఆశీస్సులు పొందారు . ఈ సందర్భంగా పలు చోట్ల జరిగిన అన్నదానం కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. తొలుత బురాన్ పురంలోని అభయాంజ నేయ స్వామి ఆలయంలో జరిగిన అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని శ్రీరాముని ఆశీస్సులు అందుకున్నారు .

**ఎన్ఎస్పీ క్యాంపు లో**
ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ఎన్ ఎస్పీ క్యాంప్ లోని రామాలయాన్ని సందర్శించి, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్య క్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర ,పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు , పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు, చిత్తారి సింహాద్రి యాదవ్ ,తాళ్లూరి జీవన్ , నామ సేవా సమితి నుంచి తాళ్ళూరి హరీష్, పాల్వంచ రాజేష్ ,చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరానగర్ లో**
ఇందిరా నగర్ లోని పర్ణశాలను సందర్శించారు . ఈ సందర్భంగా నవమి వేడుకల్లో పాల్గొని, పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చావా నారాయణ రావు ,సరిపూడి సతీష్, యాకూబ్ పాషా , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

**టీఎన్జీవోస్ రామాలయంలో**
టీఎన్జీవోస్ కోదండ రామాలయం లో జరిగిన శ్రీ సీతారాముల స్వామి కల్యాణ వేడుకల్లో కూడా నామ పాల్గొని
పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని నరేంద్ర, నల్లమల రంజిత్ ,కర్నాటి కృష్ణ, చెరుకూరి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు .

**ఇల్లందు క్రాస్ రోడ్డులో**
ఇల్లందు క్రాస్ రోడ్డులోని జలాంజనేయస్వామి ఆలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మోపర్తి సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు ఎతదితరులు పాల్గొన్నారు.

**గాంధీచౌక్ వేడుకల్లో నామ**
గాంధీచౌక్ లో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో నామ స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులతో కలిసి పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి మోహన్ రావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, చిల్లంచర్ల రాధ, కురువెళ్ల జగన్, శ్రీరంగం రాధాకృష్ణ, పుల్లఖండం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటుమల్లేశ్వర స్వామి టెంపుల్ లో**
కాల్వొడ్డులోని గుంటుమల్లేశ్వర స్వామి ఆలయంలో కన్నులపండువగా జరిగిన శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ వేడుకల్లో కూడా నామ నాగేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి పాల్గొని , పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్త జనంతో కలిసి, పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్న , బోజెడ్ల రామ్మోహన్, చింతపల్లి వెంకటేశ్వర్లు, బోజెడ్ల కిరణ్ కుమార్, కేసగాని రవి, మోరం పూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి కార్మికులతో ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఆత్మీయ సమావేశం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటనలు జరుపుతున్న ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కొత్తగూడెం లోని సింగరేణి కాలరీస్ ప్రాంతంలో బుధవారం నాడు పర్యటించారు. కార్మిక సోదరులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపి ముచ్చటించారు. సింగరేణి కార్మికులు ఉదయాన్నే తమను కలవడానికి వచ్చిన వినోద్ రావు కి ఘన స్వాగతం పలికారు. ముందుగా గౌతంఖని ఓపెన్ కాస్ట్ మైన్, పద్మావతి ఖని, రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో సింగరేణి కార్మికులను, యూనియన్ నాయకులను అయన కలుసుకొన్నారు. వారి సాదకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటికరణ చేస్తుందని అసత్యపు ప్రచారం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు, ఆరోపణలతోనే కాలక్షేపం చేస్తోందని అయన చెప్పారు. అనంతరం పద్మావతి ఖనిలో కార్మికులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో అప్రెంటీస్ ఉద్యోగులను కలుసుకొని వారి స్టైఫండ్ గురించి తెలుసుకున్నారు. తెలంగాణకు తలమానికం లాంటి సింగరేణి అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో ఉందని, వారి సంక్షేమానికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనని ఎంపీగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు. అసెంబ్లీ కన్వీనర్ నరేంద్ర బాబు, ఏ బీ కే ఎం ఎస్ -బీ ఎం ఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్, కార్పొరేట్ ఉపాధ్యక్షుడు జి. కృష్ణా రెడ్డి తో పాటు కార్మిక నాయకులు జి. వెంకట్ రెడ్డి, బీమా, ఉదయ్ కుమార్, అల్లి ప్రకాష్, నాగేశ్వర్ రావు, నిర్మల, సతీష్, సురేష్, బీజేపీ నాయకులు, జీవీకే మనోహర్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని పలు దేవాలయాలను వినోద్ రావు, వారి ధర్మపత్ని వినీల రావు సందర్శించారు. వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల ఆశీస్సులు అందుకున్నారు. గట్టాయిగూడెంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామిని దర్శించుకున్న వారు పాల్వంచ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన తిరు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు వంశీ కూడా పాల్గొన్నారు.

# సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ఘన స్వాగతం

**-వేం నరేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్**



**తరంగాలు/కేసముద్రం/**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు గా ఎన్నికైన మానుకోట ముద్దుబిడ్డ వేం నరేందర్ రెడ్డి మొట్టమొదటిసారిగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చేసిన సందర్భంగా నెల్లికుదురు క్రాస్ రోడ్ వద్ద పూలమాలతో ఘన స్వాగతం పలికిన కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వారావు ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్, మాజీ ఎంపీపీ కదిరి సురేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బాణోత్ వెంకన్న, తరాల సుధాకర్, బాధవత్ సుమన్, భానోత్ అరుణ్, తోట అఖిల్, పనీ, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం...

**-పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ 28వ,వార్డు నందు శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గీతామందిర్ దేవాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ స్థానిక వార్డు కౌన్సిలర్ సాదేఖాబేగం ఖాదర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణం...కమనీయం...

**-కంటాత్మాకూర్ లో వైభవంగా నిర్వహించబడిన సీతారాముల కళ్యాణం-ఉప్పొంగిన భక్తజన ప్రవాహం**
**-ఆలయ అర్చకులు, వేదపండితుల వేదమంత్రాలతో పులకించిన హనుమాన్ దేవాలయ క్షేత్రం.**
**-శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించిన దేవస్థానం చైర్మన్ మరియు గ్రామ ఎంపీటీసి దంపతులు**





**తరంగాలు /నడికూడ:**
హన్మకొండ జిల్లా నడికూడ మండలం కంటాత్మాకూర్ గ్రామంలోని హనుమాన్ దేవస్థానం ప్రాంగణం నందు దేవస్థానం చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు, భక్తులు మరియు ధాతల సహకారంతో ఏర్పాటు చేసిన కళ్యాణమండపం హనుమాన్ క్షేత్రం నందు నిర్వహించిన సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంతయు ఆలయ ప్రధాన పూజారి అఖిల్ పూజారి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా భక్తిశ్రద్దాలతో వేదమాంత్రాలతో నిర్వహించబడింది. కంటాత్మాకూర్ హనుమాన్ దేవాలయ క్షేత్రం జై శ్రీరామ్... జై శ్రీరామ్... జై జై శ్రీరామ్... అనే నామస్మరణతో మార్మోగింది. వేద పండితులు ఘనంగా నిర్వహించిన రాములోరీ కళ్యాణం ఆద్యంతం ఆధ్యాత్మిక ప్రభంజనంలో ముంచెత్తాయి. జై శ్రీరామ్...జై జై శ్రీరామ్... అంటూ భక్తజన కంఠాలన్ని ఏకమై రాములోరి నామస్మరణనామామృతాన్ని మార్మోగించడంతో హనుమాన్ దేవస్థానం పరిసరాలన్నీ దద్దరిల్లాయి. అనంతరం ప్రధాన పూజారి అఖిల్ పూజారి సమక్షంలో వేదపండితుల పండిత బృందం వేదమంత్రాలతో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో 106 మంది పుణ్యదంపతుల సమక్షంలో సుమారు మూడు గంటల పాటు శాస్త్రోక్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అశేష భక్తజన ప్రవాహం ఉప్పొంగగా సన్నాయి మేళతాళాలు మార్మోగగా వేదపండితుల వేద మంత్రాలతో కంటాత్మాకూర్ హనుమాన్ దేవాలయ క్షేత్రం భక్తి పారవశ్యంలో మునిగితేలింది. చలువ పందిళ్ల నీడన భక్తజనుల జయ జయ ధ్వనులతో కళ్యాణ మంటపం ఆద్యంతం ఆధ్యాత్మిక తరంగాలతో తళుకులీనింది. అఖిలాండకోటి కలియుగ భగవానుడు శ్రీరామచంద్రుడి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులంతా తనువంత కన్నులు చేసుకుని రెప్పవాల్చకుండా వీక్షించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కల్యాణ వేడుకను భక్తులందరూ తిలకించి పులకించి పునీతులయ్యారు. రామచంద్రస్వామి అనుగ్రహం ఆశీర్వాదంతో కంటాత్మాకూరు గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ క్రోధ నామా సంవత్సరంలో గ్రామం అభివృద్ధిలో పయనించాలని వేదపండితులు ఆశీర్వధించారు. భక్తంజానేయ స్వామి దేవాలయాన్ని గ్రామస్తుల సహకారంతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసుకుందామని అఖిల్ పూజారి కోరారు. ఆ శ్రీ రామచంద్రుడి ఆశీస్సులు ఇక్కడ వచ్చిన భక్తుల మీద అదేవిధంగా కంటాత్మకూర్ గ్రామం మీద ఉండాలని వేదపండితులు అధిర్వాదవచ్చానాలిచ్చారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన మహాఅన్నదాన కార్యక్రమంలో భక్తులందరు పాల్గొని దేవుడి ప్రసాధాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, ఎంపీటీసీ, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పురాప్రముఖులు, ధాతలు, ఆలయ అర్చకులు, వేదపండితులు, గ్రామస్తులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.

**-ఆంజనేయ స్వామి ఆలయం సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం**




**తరంగాలు /నరసింహులపేట**
భారతీయులందరు పరమ పవిత్రమైన రోజుగా భావించే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నరసింహుల పేట మండలం రామన్న గూడెం గ్రామం లో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. రాముడి తరపున బోడుపట్ల రజిత- నర్సయ్య దంపతులు సీతమ్మ తరపున మంద సంధ్య- కార్తీక్ రెడ్డి దంపతులు డాక్టర్ -కొత్త యాదగిరి రెడ్డి దంపతులు కూర్చుని కళ్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కొత్త యాదగిరి రెడ్డి దంపతులు మాట్లాడుతూ సీతా రామచంద్రుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఐదు వందల సంవత్సరాల భారతీయుల కల అయిన అయోధ్య లో భవ్య రామ్ మందిరం నిర్మాణం జరుగడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండ్రెడ్డి రంగారెడ్డి , దారం శ్రీనివాస్ , తోకల వెంకట్ రెడ్డి, బట్టిపెల్లి అర్జున్ మహి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఉపేంద్ర చారి, ఉమేష్, మాచర్ల రవి, రహీం పాషా విజయ్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

**-టౌన్- 2సెక్షన్ ఎఈ ఎస్. వెంకటేశ్వర్లు లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్**



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ కరెంటు వినియోగదారులకు తెలియజేయడం ఏమనగా టౌన్-2 సెక్షన్ ఏఈ ఎస్.వెంకటేశ్వర్లు,గురువారం రోజున ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు మిర్యాలగూడ టౌన్ - 2 పరిధిలోని 33 కె.వి ఎఫ్పీఐ సబ్ స్టేషన్ నుండి 11 కె.వి ఇండస్ట్రియల్ 1, 11 కె.వి ఎఫ్పీఐ మిర్యాలగూడ ఫీడర్లు నేషనల్ హైవే ప్రక్కన 11 కెవి లైన్ లాగుట కొరకు ఎల్ సి తీసుకోబడును. దీనివలన, ఇండస్ట్రియల్ వన్ ఫీడర్ కింద ఉన్న వినియోగదారులకు, ఎఫ్పీఐ ప్రకాష్ నగర్ బాపూజీ నగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక వినియోగదారులు సహకరించగలరని ప్రజలను కోరారు.

# జగన్ నాయకత్వం అంటే ఇష్టమన్న నటుడు విశాల్

**-రాజకీయాల్లో అంతా నటిస్తున్నారు**
**-అందుకే నటులు రాజకీయాల్లోకి వస్తున్నారు**



**హైదరాబాద్-తరంగాలు**
తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ప్రస్తుతం దేశమంతా రాజకీయ వేడి బాగా నడుస్తుంది. దాంతో ఎవరు ఎప్పుడు ఎలాంటి కామెంట్స్ చేసినా వెంటనే వైరల్ అవుతున్నాయి. తాజాగా విశాల్ కూడా తాజా రాజకీయాలపై తనదైన శైలిలో స్పందించాడు. రత్నం సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హైదరాబాద్ వచ్చిన విశాల్.. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ పరిస్థితులపై స్పందించడమే కాకుండా.. ఏపీలో ఎవరు ముఖ్యమంత్రి కాబోతున్నారో కూడా క్లారిటీగా చెప్పేశాడు. పైగా తన రాజకీయ భవిష్యత్తుపై కూడా క్లారిటీ ఇచ్చాడు ఈ హీరో. తాను ఆల్రెడీ రాజకీయాల్లోకి వచ్చాను అని.. వాళ్లే నామినేషన్ రిజెక్ట్ చేశారు. 2026 ఎన్నికల్లో పోటీ చేస్తాను.. వాళ్ళు ఏం చేయలేదు కాబట్టే విశాల్ వచ్చాడు.. వాళ్ళు చెప్పింది చేస్తే విశాల్ మళ్లీ సినిమా యాక్టర్ గానే ఉండిపోతాడు అంటూ గట్టిగానే కౌంటర్ వేశాడు ఈ హీరో. జనాలకు మంచి చేయాలి అనుకున్నప్పుడు ఎందుకు ఇన్ని రాజకీయ పార్టీలు.. అందరూ కలిసి మంచి చేయొచ్చు కదా అని కొత్త వాదనకు తెర తీశాడు విశాల్. అన్ని పార్టీలు అందరూ కలిసి పనిచేస్తే ఒక్క సంవత్సరంలోనే మంచి చేయొచ్చు.. 5 సంవత్సరాలు ఎందుకు అనేది ఈయన వాదన.రాజకీయ నాయకులు నటులుగా మారుతున్నారు.. అందుకే నటులు రాజకీయాల్లోకి వస్తున్నారు అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు విశాల్. ఇక సినిమాలు రాజకీయాలు బ్యాలెన్స్ చేయలేము.. ఎక్కడో ఏసి రూమ్ లో కూర్చొని చేసే పని కాదు ఇది.. రాజకీయాలకు రావాలంటే కొన్ని విషయాలు పూర్తిగా మర్చిపోవాలి అని చెప్పుకొచ్చాడు ఈయన. ఇన్ డైరెక్ట్‌గా పవన్ కల్యాన్‌ను ఈయన టార్గెట్ చేశాడు అంటూ ఫ్యాన్స్ అప్పుడే ట్రోలింగ్ కూడా మొదలుపెట్టారు. ఈ సమాజంలో డబ్బులు పెట్టి కొనాల్సినవి ఉచితంగా ఇస్తున్నారని.. ఉచితంగా రావాల్సిన విద్యను, మెడికల్, నీళ్ల అమ్మేస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు విశాల్. అందరికీ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలి.. అప్పుడే సమాజం బాగుపడుతుంది అంటూ చెప్పాడు ఈ నటుడు. ఈ పరిస్థితులు మార్చే రాజకీయ నాయకుడికి తాను జీవితాంతం ఓటు వేస్తాను అంటూ చెప్పుకొచ్చాడు. ముఖ్యంగా కొత్త ఓటర్లు కచ్చితంగా ఓటు వేయాలి.. 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ అవకాశాన్ని వాళ్ళు వదులుకోకూడదు అని చెప్పాడు విశాల్.ఏపీ రాజకీయాలపై స్పందిస్తూ.. తాను ఏ పార్టీ సపోర్టర్ కాదు.. కానీ ఐ లైక్ జగన్.. ఈసారి కూడా ఆయనే మళ్లీ సీఎంగా వస్తారు అంటూ ఆశాభావం వ్యక్తం చేశాడు. దాంతో పాటు ఈ మధ్య జగన్ పై జరిగిన దాడి గురించి కూడా స్పందించాడు విశాల్. ఒక రాజకీయ నాయకుడిగా ప్రజలకు మంచి చేయాలని బయటకు వచ్చినప్పుడు ఇలాంటివన్నీ జరుగుతూ ఉంటాయి.. ఈ అటాక్స్ మొదటిసారి కాదు.. గతంలోనూ జరిగాయి.. ఇక మీద జాగ్రత్తగా ఉండాలి ఇదంతా పార్ట్ ఆఫ్ పొలిటికల్ లీడర్స్ లైఫ్ అని చెప్పుకొచ్చాడు ఈయన. మొత్తానికి జగన్ సీఎం అవుతాడు అంటూ విశాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ధర్మాన్ని కాపాడడంలో రామున్ని మించిన దేవుడు లేడు

**-నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ శ్రీ రామనవమి సంధర్భంగా పట్టణంలోని రెడ్డి కాలనీ నందు గల రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం లో సతీసమేతంగా పాల్గొన్న నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా పలు చోట్ల నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాలలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణలి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆలుబాక గ్రామంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**-పాల్గొన్న ఎటూర్ నాగారం ఏఎస్పీ.**




**తరంగాలు ప్రతినిధి / నూగూరు వెంకటాపురం**
జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆదేశంపై ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని ఆలబాక పోలీస్ క్యాంప్ ఆధ్వర్యంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన వెంకటాపురం పోలీస్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆలు బాక లో జరిగిన పోలీస్ ఫ్లాగ్ మార్చ్ లో ఎటు రు నాగారం ఏఎస్పీ ఐపీఎస్ అధికారి మహేష్ బి గీతే పాల్గొన్నారు. సంఘవిద్రోహ శక్తులు నిషేధిత విప్లవ సంఘాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా, ఎన్నికల సంధ్ర్భంగా పన్నాగాలు చేస్తున్నాయని, అటువంటి సంఘవిద్రోహుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ ఎల్లవేళలా ప్రజలకు అవగాహనతో భద్రతా చర్యలు చేపడుతుందని, ఎటు రు నాగారం ఎ.ఎస్.పి మహేష్ బి గీతే తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా ఆలుబాక పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామాల్లో ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పోలీస్ అధికారులు ఈ సందర్భంగా పరిశీలించారు. వెంకటాపురం చర్ల రహదారిలో ఉన్న ఆలుబాక బేస్ క్యాంప్ ప్రధాన రహదారిపై పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున సివిల్ మరియు సిఆర్పి ఫీఎఫ్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ లో ప్రజలకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎటునాగారం ఏ ఎస్ పి ఐపీఎస్ అధికారి మహేష్ బి.గితే తో పాటు వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. కుమార్ ఆలుబాక బేస్ క్యాంపు సివిల్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, వెంకటాపురం, వాజేడు సివిల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. అశోక్, వెంకటేశ్వరరావు సిఆర్పిఎఫ్ కమాండెంట్ బలివీందర్ సింగ్, ఇన్స్పెక్టర్ ఒభయ్య సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ లో పాల్గొన్నారు.

# బచ్చురాం ఆధ్వర్యంలో

## ఇంటింటి ప్రచారం



**తరంగాలు-వనపర్తి**

వనపర్తి పట్టణంలోని 8 వ,21వ వార్డులలో బిజెపి నాయకులు పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి ఇంటింటికి వివరించి చైతన్యపరిచారు. ఈసందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అదేవిధంగా తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ గానీ, అవాస్ యోజన పథకం కింద ఇళ్ళ నిర్మాణానికి ఇచ్చే నిధులు గానీ, రేషన్ కార్డులు ఉన్న వారికి ఉచిత రేషన్ బియ్యం, ఉచిత మరుగుదొడ్ల నిర్మాణం, అయ్యుష్మన్ భారత్‌ను కరోనా సమయంలో ప్రవేశపెట్టి ఉచిత వ్యాక్సిన్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీకాంత్, రామకృష్ణ, ప్రశాంత్, రఘు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన వాడ వాడల శ్రీరామనవమి ఉత్సవాలు.

**-గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల సందడి.**

**తరంగాలు ప్రతినిధి /నూగూరు వెంకటాపురం :-** ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామాలయాలు,శ్రీ ఆంజనేయస్వామి మందిరాల వద్ద ఇతర దేవాలయాల వద్ద శ్రీ సీతారాముల తిరు కల్యాణ దివ్య మహోత్సవాలు అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్రోత్తం గా జై శ్రీరామ జై జై శ్రీరామ అనే భక్తుల నినాదాలతో, స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలు బుధవారం అంగ రంగ వైభవంగా జరిగాయి. భద్రాచలంలో స్వామి వారి కశ్యాణ క్రతువు కార్యక్రమం ప్రారంభం అయిన సమయంలో ఈ ప్రాంతంలో కూడా స్వామివారి కల్యాణ మహోత్సవాలు ప్రారంభించడం ,ఎన్నో ఏళ్లుగా భక్తిరస సాంప్రదాయంగా కొనసాగుతున్నది. గ్రామాల్లోని శ్రీరామ భక్తులు ముఖ్యంగా మహిళలు ఆబాల గోపాలం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వీనుల విందుగా, నేత్రపరంగా తిలకించేందుకు ఆలయ కమిటీ వారు వేసిన చలువ తాటాకు పందిళ్లు,టెంట్లు కింద కూర్చొని శ్రీ సీతారామ దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. ఈ సందర్భంగా స్వామివారికి జీలకర్ర, బెల్లం, తలంబ్రాలు, మాంగల్య ధారణ తదితర కళ్యాణ క్రతువును , వేద పండితులు ఘణంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం తలంబ్రాలు కార్యక్రమం కు అశేష భక్తజనం వీక్షించి జై శ్రీరామ, అయోధ్య రామ జై సీతారామాంజనేయ అంటూ భక్తి రస నినాదాలతో ఆలయ,మరియు కళ్యాణ మండపాలు మారు మ్రోగాఇ. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారి పవిత్రమైన తలంబ్రాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు బెల్లం పానకం, పులిహోర ప్రతి ఒక్క భక్తుడికి అందే విదంగా పంపిణీ చేశారు. అనంతరం శ్రీరామనవమి కమిటీ, స్వామివారి ఉత్సవ కమిటీలు ఆయా మండలాల వద్ద భక్తులకు అన్నప్రసాద వినియోగాన్ని ఘనంగా నిర్వహించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని










రెవెన్యూ కోటర్స్, మరియు అప్పాల వారి వీధి, బెస్తగూడెం శ్రీరామ టెంపుల్ ,పెద్ద గొల్లగూడెం, చెరుకూరు, వాజేడు ఇంకా అనేక గ్రామాల్లో శ్రీరామనవమి దివ్య కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అశేష భక్త జనవాహిణి ఆయా భక్తమండలి, ఉత్సవ కమిటీలు అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో వేకువ జామునే భక్తులు దర్శనాలు చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు లో పాల్గొని భద్రాచలం లో జరిగే శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా టెలివిజన్లలో వీక్షించారు. అయోధ్యలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సైతం ప్రత్యక్ష ప్రసారాలు జరగడంతో, అశేష భక్తులకు శ్రీరామచంద్రమూర్తి యొక్క దివ్య కళ్యాణ మహోత్సవాన్ని టెలివిజన్ ల ద్వారా వీక్షించి, జై శ్రీరామ, జై జై శ్రీరామ అంటూ అయోధ్య రామ అంటూ భక్తులు స్వామివారి కల్యాణ మండపాల వద్ద నినాదాలు చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న ఒక చిరు వ్యాపారి స్వామి వారిపై భక్తితో పులిహోర, బెల్లం పానకాన్ని వందలాది మంది భక్తులకు పంపిణీ చేసి, స్వామి వారిపై భక్తిని చాటారు.

# కళ్యాణం ..కమనీయం

**-అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం**
**-ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎస్**
**-హాజరైన మంత్రులు భట్టి, పొంగులేటి, పలువురు విఐపిలు**
**-కళ్యాణోత్సవానికి బారీగా తరలివచ్చిన భక్తులు**
**-నేడు స్వామివారి పట్టాభిషేక మహోత్సవం**





**తరంగాలు-భద్రాచలం**

భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీరామ నవమి భద్రాచల క్షేత్రంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణోత్సవానికి భక్తుల బారీగా హాజరయ్యారు. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. శుభ మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తయ్యింది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పోదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు. అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతోసూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామ స్మరణతో మార్మోగాయి. కల్యాణోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా రామయ్య కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది. కళ్యాణోత్సవారికి డిప్యూటీ





సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా కళ్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీరామనామస్మరణతో మిథులా స్టేడియం మారుమ్రోగింది. భక్తులంతా శ్రీరాముడి కళ్యాణాన్ని వీక్షిస్తూ పరవశించి పోయారు. సీతారామచంద్రుల కళ్యాణం కోసం మిథిలా కళ్యాణ మండపం లో 24 సెక్టార్స్ ఏర్పాటు చేశారు. 31 వేల మంది భక్తులు కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే 1800 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారు. కాగా.. కళ్యాణోత్సవం సందర్భంగా మిథులా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుక కోసం ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో కళకళ లాడుతోంది. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరుగనుంది.

# పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**వనపర్తి (చైతన్యగళం):** పట్టుదలతో చేస్తే దేన్నైనా సాధించవచ్చునని బండలాగుడు పోటీల ద్వారా నిరూపించవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా బుధవారం వనపర్తి మండలం చివనుగుంటపల్లి గ్రామంలో నిర్వహించిన బండలాగులు పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలాగుడు పోటీలు పట్టుదలకు నిదర్శనమని గ్రామాలలో ఇలాంటి బండలాగుడు పోటీలు తగ్గిపోతున్నాయని ఇలాంటి పోటీలకు ఎంతో ఆదరణ ఉందని ఆసక్తిగల వ్యక్తులు ఇలాంటి పోటీలను గ్రామాల్లో నిర్వహిస్తే ఒక పండగ వాతావరణం నెలకొని ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లిన ఆయన ముందుగా గ్రామంలోని ఆలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు మండలాలు పోటీ కార్యక్రమా.. నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం లక్ష్యంగా

## బిఆర్ఎస్ నేతల విమర్శలు



**తరంగాలు-వరంగల్,** వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో వీరంతా విమ్మలకు పదను పెడుతున్నారు. గత 15రోజుల వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ధ శత్రువులైపోయారు. నిన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జంప్‌కి కారణం కడియం అంటూ ఆరోపించారు. వరంగల్ లోజరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల మీటింగ్ లో కడియంపై ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ పెద్ది సుదర్శన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తాయన్నారు. దానంకు నోటీసులు వచ్చాయి. రేపో మాపో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు మరోవైపు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి

# చేపటవేటకు

## వెళ్లి వ్యక్తి మృతి

**తరంగాలు-టమెదక్,** చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్‌లో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన




వెంకటయ్య (48) నస్కల్ గ్రామ శివారులోని వాగులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో వెంకటయ్య వాగులో ఉన్న లోతైన గుంతలోకి కాలు జారడంతో నీళ్లలో మునిగి ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుని భార్య కళావతి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వెంకటయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

## ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొన వచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడ కూడా అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని , ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్




అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పోటి చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంత వరకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణపై ప్రతిరోజు నివేదికలను సమర్పించాలని, ప్రతి రోజు దాఖలైన నామినేషన్ అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులతో మాట్లాడుతూ, నామినేషన్లు దాఖలు సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థి ప్రతిజ్ఞ రిటర్నింగ్ అధికారి ముందు చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతిరోజు నమోదు అవుతున్న నామినేషన్లు సెట్ల వారీగా సమాచారం పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థుల ప్రవేశం, హెల్ప్ డెస్క్, హెల్ప్ డెస్క్ వద్ద సదుపాయాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఏర్పాట్లను తనిఖీ చేశారు. అభ్యర్థి ప్రవేశం నుండి, డిపాజిట్ స్వీకరణ, నామినేషన్ ప్రీ వేరిఫికేషన్, అన్ని దశలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. నూతన కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద మీడియా పాయింట్ ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ట ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా సహకార అధికారి మురలీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు, అధికారులు తదితరులు వున్నారు.

# నిజామాబాద్‌లో వేడెక్కిన రాజకీయం

**-పోటాపోటీగా ముగ్గురు అభ్యర్థుల ప్రచారం**
**-19న నామినేషన్ వేయనున్న అర్వింద్**
**-22న జీవన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం**




**తరంగాలు-నిజామాబాద్,** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 18న విడుదల కానుండడంతో నిజామాబాద్ పరిధిలో రాజకీయం వేడెక్కింది. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు వేడెక్కుతు న్నాయి. అభ్యర్థులు ప్రత్యర్థులపై ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ విధానాలను ప్రశ్నిస్తూ సవాళ్లు విసురుతున్నారు. ఇందుకు పార్టీ సమావేశాలే కాకుండా విలేకర్ల సమావేశాలు, ప్రసార మాధ్యమాల్లో ఇంటర్వ్యూలను వేదికగా చేసుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ప్రత్యర్థుల వైఫల్యాలు, తమకు అవకాశం ఇస్తే ఏం చేస్తామనే విషయాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మూడు పార్టీలు వ్యూహాత్మకం గా ప్రచారం సాగిస్తున్నాయి. ప్రధానంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయటంపైనే దృష్టిసారించాయి. ఇకపై జనంలోకి వెళ్లే విధంగా ప్రచార కార్యాచరణ అమలు చేయనున్నాయి. ఇందుకోసం పార్టీలు పార్లమెంటు నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు సమన్వయ కమిటీలను వేస్తున్నాయి. ఆయా కమిటీలు మండలాల వారీగా ఉన్న కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ప్రచార పర్వాన్ని ఉద్ధృతం చేయనున్నట్లు తెలుస్తోంది. నామపత్రాల దాఖలు తర్వాత ప్రచార సామగ్రి మండలాల వారీగా పంపిణీ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. పోటీ చేస్తున్న ముగ్గురు అబ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దూసుకు పోతున్నారు. బిజెపి నుంచి ప్రస్తుత ఎంపి ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పోటీలో ఉన్నారు. నోటిఫజకేసన్ విడుదలతో గురువారం నుంచే నామినేషన్ల దాఖలు పక్రియ ప్రారంభమవుతుంది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున బరిలోకి దిగుతున్న అభ్యర్థులు ఇప్పటికే ఓట్ల సమరానికి సన్నద్ధమయ్యారు. నిత్యం పార్టీ శ్రేణులతో సమావేశమవుతూ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. భాజపా, భారాస అభ్యర్థులు 19వ తేదీన, కాంగ్రెస్ అభ్యర్థి 22న నామినేషన్ దాఖలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇందుకు ఆయా పార్టీల నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఈ నెల 19న పేరు, బలం ఆధారంగా నామినేషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం సాదాసీదాగా ఉండనుంది. ఈ నెల 25న మరోమారు ర్యాలీగా వెళ్లి నామపత్రాలు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆ రోజు ర్యాలీ, సభ ఉండనుందని సమాచారం. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని సమాచారం. భారాస అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కూడా 19వ తేదీనే నామినేషన్ దాఖలు చేయనున్నారు. భారాస నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరవుతారని చెబుతున్నారు. 22న కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పెద్దలు హాజరవుతారని తెలుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రెండు బహిరంగ సభలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందులో ఒకటి అభ్యర్థి నామినేషన్ రోజునే నిజామాబాద్ నగరంలో నిర్వహించాలనే ఆలోచన జిల్లా పార్టీ చేస్తోంది. ఆ రోజు వీలుకాకుంటే సభ తేదీ మారే అవకాశం ఉంది.

# సీతారాములకు పట్టు వస్త్రాలు

## సమర్పించిన కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ"


**తరంగాలు-వనపర్తి** వనపర్తి జిల్లా కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఆలయం ఆవరణలో కన్నుల పండువగా జరిగింది. స్థానిక వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దేవమ్మ నేతృత్వంలో ఆలయ అభివృద్ధి కమిటీ కళ్యాణానికి సర్వం సిద్ధం చేయగా, మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తైంది. వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను లాంఛనంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో శివ గౌడ్, వినోద్ గౌడ్, రాజేష్, శివసాగర్, శ్రీకాంత్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభాస్ మూవీలో నిధి అగర్వాల్



'రాజాసాబ్' కోసం మళ్లీ రంగంలోకి దిగుతున్నారు కథానాయకుడు ప్రభాస్. మారుతి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా ఇటీవల హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించుకోగా.. తాజాగా నిధి అగర్వాల్ సెట్లోకి అడుగు పెట్టింది. ఈ వారంలోనే ప్రభాస్ కూడా సెట్లోకి రానున్నారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో భాగంగా వీళ్లిద్దరిపై కీలక సన్నివేశాలతో పాటు ఓ పాటను చిత్రీకరించనున్నట్లు తెలిసింది. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యముందట. దీన్ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# ధర్మకోసం యుద్ధం..

## త్వరలో హరిమర వీరమల్లుపై తాజా ప్రకటన

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్‌లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇటీవల ఎటువంటి వార్తలు వైరల్ అయ్యాయో తెలియంది కాదు. అయితే వెంటనే మేకర్స్ ఆ వార్తలపై క్లారిటీ ఇచ్చారు. 'హరిహర వీరమల్లు' చిత్రీకరణ ఆగిపోయిందంటూ వచ్చిన వార్తలకు వెంటనే బ్రేక్ వేయడమే కాకుండా.. విడుదల ఎప్పుడనేది కూడా మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ లోపు టీజర్ కూడా విడుదల చేస్తామని మేకర్స్ ఇచ్చిన అప్డేట్‌తో.. 'హరిహర వీరమల్లు'పై వస్తున్న వార్తలకి ఫుల్‌స్టాప్ పడింది. ఇక శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని తాజాగా మేకర్స్ మరో అప్డేట్ వదిలారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతూ.. సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ ట్వీట్‌కు మెగా ఫ్యాన్స్ కూడా 'వెయిటింగ్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే.. 'త్వరలో..' అని ఎప్పుడి నుంచో చెబుతున్నారు. ఒక డేట్ అనేది చెప్పొచ్చుగా అంటూ ఫ్యాన్స్ చేస్తున్న కామెంట్స్ కూడా వైరల్ అవుతున్నాయి. ఏదయితేనేం.. 'హరిహర వీరమల్లు' సినిమా ఆగిపోయిందని అసత్య ప్రచారాలు చేసే వారికి ఛాన్స్ ఇవ్వకుండా.. మేకర్స్ మంచి ప్రయత్నమే చేస్తున్నారని చెప్పొచ్చు. అలాగే 'శ్రీరామనవమి' ఫెస్టివల్ స్పెషల్‌గా విడుదల చేసిన 'ధర్మం కోసం యుద్ధం' కోట్ కూడా.. సినిమా ఏ విధంగా ఉండబోతుందనేది క్లారిటీ ఇస్తుందని, పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే ఈ చిత్రం ఓ మైలురాయిగా నిలవడం పక్కా అనేలా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్‌కు జోడీగా నిధి అగర్వాల్ నటిస్తున్నారు.

# కృతిసనన్ అందాల ఆరబోత...




కృతిసనన్ ప్రస్తుతం బాలీవుడ్‌ను ఏలుతున్న కథానాయిక. ఇటీవల ఆదిపురుష్ సినిమాలో ప్రభాస్‌తో కలిసి సీతగా నటించింది. వన్ నేనొక్కడినే సినిమాలో మహేశ్‌బాబు సరసన కథనాయికగా చేసి వెలుగులోకి వచ్చిన ఈ భామ ఆ తర్వాత బాలీవుడ్‌లో చేతినిండా చిత్రాలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు పాతికపైనే సినిమాలు చేసిందంటే అమ్మడి స్పీడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పైగా ఈ చిత్రాలలో మ్యాగ్జిమం అన్ని బడా హీరోల సినిమాలు కావడం విశేషం. లేడీ ఓరియంటెడ్ అయినా గ్లామర్ సినిమాలైనా ఫస్ట్ ఛాయిస్ కృతిసనన్‌గా మారింది. తాజాగా క్రూ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని దక్కించుకున్న ఈ సుందరి కాస్త విరామం దొరకడంతో మ్యాగ్జిన్‌లకు ఫొటోషూట్లు చేస్తూ బిజీగా ఉంటోంది. ఈక్రమంలో ఎల్లే అనే మ్యాగ్జిన్ కోసం చేసిన ఫొటోషూట్ బాగా వైరల్ అవుతోంది. కృతిసనన్ వంటిపై భాగంలో బ్లూ జీన్స్ షర్ట్ ధరించి బటన్స్ వదిలేసి దిగిన ఈ ఫొటోలు సోషళ మీడియాలోపెద్ద దుమారమే రేపుతున్నాయి.




# జై హనుమాన్ ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'హనుమాన్'. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లుకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చాడు ప్రశాంత్ వర్మ. శ్రీ రామ నవమి సందర్భంగా 'హనుమాన్' సీక్వెల్ 'జై హనుమాన్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో రాముడి చేతిలో హనుమంతుడు చేయి వేసినట్లు పోస్టర్ కనిపిస్తుంది. ఈ పోస్టర్‌పై ఈ పవిత్రమైన రామనవమి సందర్భంగా ఆ శ్రీరాముని ఆశీస్సులతో ఇదే నా ప్రమాణం.. జై హనుమాన్ తో ప్రపంచ ప్రేక్షకులకి ఒక మునుపెన్నడూ లేని అనుభూతిని అందిస్తానని లైఫ్ టైం లో సెలెబ్రేట్ చేసుకునే సినిమాగా తీర్చిదిద్దుతానని అంటూ ప్రశాంత్ రాసుకోచ్చాడు. ఇక ఈ చిత్రం 'రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అన్న స్టోరీతో రానుంది. ఇక ఈ పోస్టర్ చూసిన ఆడియన్స్ థ్రిల్‌గా ఫీలవుతున్నారు. ఈ సినిమాను 2025 విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# టుక్ టుక్ టైటిల్ పోస్టర్ విడుదల

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు చిత్రవాహిని ప్రొడక్షన్స్, ఆర్‌వైజీ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం టుక్ టుక్ ఈ సినిమాకు సి.సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. శ్రీ రామనవమి సందర్భంగా చిత్రయూనిట్ మూవీ నుంచి టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ చూస్తే.. విచిత్రమైన ఆటో ఈ పోస్టర్‌లో చాలా ఆకర్షణీయంగా ఉంది. చూడడానికి ఏదో ఫాంటసీ చిత్రాన్ని తలపించేలా పోస్టర్ కనిపిస్తుంది. పోస్టర్‌ను హీరో హీరోయిన్ లేకుండా ఆటో మాత్రమే డిజైన్ చేయడంతో దీని వెనుక ఉన్న కథాంశం ఏంటి అనేది కూడా ప్రేక్షకులు చర్చించుకుంటున్నారు. మరోవైపు విలేజ్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సంతు ఓంకార్ సంగీతం, హార్ధిక్ శ్రీకుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com